ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 122 సోమవారం 5-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 7 వెల : 5 రూ/..



**త్రివిధ దళాలతో ప్రధాని సమావేశాలు**
**త్రిముఖ దాడులకు సిద్ధం.. బ్లూప్రింట్ రెడీ**
**వారంలో కార్యాచరణ, నిర్దిష్ట చర్యలు!**
**పాక్‌పై భారీ దాడికి సంకేతాలు.. వేగంగా పరిణామాలు**

# కొట్టేది గట్టిగానే

**న్యూఢిల్లీ, మే 4: సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ.. ఉగ్రవాదుల స్వర్గధామంగా మారిన దాయాది దేశం పాకిస్థాన్‌పై భారత్ భారీ దాడికి సిద్ధమైందా? ప్రపంచ దేశాలకు తమ చర్య కనిపించేలా పెద్ద దెబ్బ కొట్టనుందా? బాలాకోట్ తరహా ప్రతీకారమైతే ఇప్పటికే జరిగి ఉండేదా? అలా కాకుండా.. నష్టాన్ని ప్రపంచానికి కనిపించేలా భారత ప్రభుత్వం సిద్ధమైందా? త్రివిధ దళాలతో.. త్రిముఖ వ్యూహంతో పాక్ నడ్డి విరచనుందా? వేగంగా మారుతున్న పరిణామాలు ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం చెబుతున్నాయి. ఆదివారం తాజాగా నియంత్రణ రేఖ(ఎల్‌వోసీ) వెంబడి ఎనిమిది చోట్ల పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడగా.. భారత్ దీటుగా బదులిచ్చింది.**

**న్యూఢిల్లీ, మే 4:**
సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ.. ఉగ్రవాదుల స్వర్గధామంగా మారిన దాయాది దేశం పాకిస్థాన్‌పై భారత్ భారీ దాడికి సిద్ధమైందా? ప్రపంచ దేశాలకు తమ చర్య కనిపించేలా పెద్ద దెబ్బ కొట్టనుందా? బాలాకోట్ తరహా ప్రతీకారమైతే ఇప్పటికే జరిగి ఉండేదా? అలా కాకుండా.. నష్టాన్ని ప్రపంచానికి కనిపించేలా భారత ప్రభుత్వం సిద్ధమైందా? త్రివిధ దళాలతో.. త్రిముఖ వ్యూహంతో పాక్ నడ్డి విరచనుందా? వేగంగా మారుతున్న పరిణామాలు ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం చెబుతున్నాయి. ఆదివారం తాజాగా నియంత్రణ రేఖ(ఎల్‌వోసీ) వెంబడి ఎనిమిది చోట్ల పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడగా.. భారత్ దీటుగా బదులిచ్చింది. సరిహద్దుల్లో భారత్ భారీ సైన్యాన్ని, 'ఎయిర్ డిఫెన్స్' వ్యవస్థలను మోహరించింది. ఆర్మీ కదలికల సమాచారాన్ని శత్రుదేశానికి పంపుతున్న ఇద్దరు గూఢచారులను పంజాబ్‌లో అరెస్టు చేసింది. అరేబియా సముద్రంలో యుద్ధ విమాన వాహక నౌకను మోహరించడంతోపాటు.. పాకిస్థాన్ తీరానికి 85 నాటికల్ మైళ్ల దూరంలో.. గుజరాత్ తీరప్రాంతంలో నౌకాదళ విన్యాసాలను నిర్వహిస్తోంది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ బేస్‌లలో భారత వాయుసేన మోహరించింది. అంతేకాదు.. రక్షణ వ్యవస్థలైన ఇగ్లా-ఎసలను అత్యవసరంగా పెద్దమొత్తంలో కొనుగోలు చేస్తోంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఇగ్లా-ఎస్, ఇతర క్షిపణి రక్షణ వ్యవస్థలను సరిహద్దులకు తరలించింది. స్ట్రాటోస్పిరిక్ ఎయిర్‌షిప్ ప్లాట్‌ఫామ్ తొలి విమాన పరీక్షను విజయవంతంగా పూర్తిచేసింది. అటు ప్రధాని మోదీ వరుసగా త్రివిధ దళాధిపతులను భేటీ అవుతూ.. సర్వసన్నద్ధతపై ఆరా తీస్తున్నారు. మరోవైపు పాకిస్థాన్‌లో యుద్ధ భయం నెలకొంది. రోజూ ఏదో ఒక ప్రకటన చేస్తున్న ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ గగనతల యుద్ధం తప్పదని తాజాగా వ్యాఖ్యానించారు. యుద్ధం వస్తే బ్రిటన్‌కు పారిపోతానని ఏకంగా ఓ ఎంపీ ప్రకటన చేయగా.. అణుబాంబులు వేస్తామంటూ రష్యాలోని పాక్ రాయబారి భారత్‌ను హెచ్చరించారు. అయితే.. భారత్‌తో యుద్ధమే వస్తే.. ఆయుధాల పరంగా పాకిస్థాన్ చావుదెబ్బ తినే ప్రమాదాలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శతఘ్నుల్లో వినియోగించే 155 ఎంఎం గుండ్ల నిల్వలు భారీగా పడిపోయాయని, నాలుగు రోజులకు మాత్రమే సరిపోతాయని పాక్ సైన్యాధికారులే చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు వాటి తయారీ అసాధ్యమని పాకిస్థాన్ కోర్ కమాండర్ల సమావేశంలో ఆందోళన వ్యక్తం కావడం గమనార్హం..!

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట :** వడ్డెర కులస్తులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. వడ్డెర కులస్తులకు తమ ప్రభుత్వంలో పెద్దపీట వేయబోతు న్నామని అన్నారు.
ఇవాళ(ఆదివారం) కోదాడ పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ... దేశంలో మొట్టమొదటిగా బీసీ కుల గణనను తెలంగాణ పూర్తి చేసిందని అన్నారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో చేసిన బీసీ కులగణనను కేంద్రం అవలంబిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బీసీ చట్టం చేసింది కాంగ్రెస్ పార్టీనే, జనాభాకు అనుగుణంగా బీసీలకు న్యాయం చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అలాగే కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల పనులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెడ్లకుంట, శాంతినగర్, పాలేరు-మోతె ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులపై సమీక్షించారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గంలోని ఎన్ఎస్పీ కాల్వలపై కూడా అధికారులతో మాట్లాడారు. అధికారుల పని తీరుపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

# అకాల వర్షం.. తీరని నష్టం

**మండు వేసవిలో భారీ వర్షంతో సర్వత్రా అతలాకుతలం**



**హైదరాబాద్:** ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో గాలివాన హోరెత్తించింది. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ వాన దంచికొట్టింది. పిడుగులు పడి ఆరుగురు, చెట్టు కూలి ఓ బాలుడు, విద్యుదాఘాతంతో మరొకరు మరణించారు. పెనుగాలులు, భారీ వర్షానికి వేలాది ఎకరాల్లో మామిడి, వరి, బొప్పాయి, మొక్కజొన్న, అరటి పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా మామిడి, వరి రైతులకు భారీ నష్టం వాటిల్లింది. ఈదురుగాలులకు చాలా చోట్ల భారీ వృక్షాలు, చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షపు నీరు భారీగా రోడ్లపై నిలవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది.

# హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి

- ఓల్డ్‌సిటీ మెట్రో వేగవంతానికి అదనపు నిధులిస్తాం - ప్రతిష్ఠాత్మకంగా మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ
- అన్నిశాఖల సమన్వయంతో సక్సెస్ చేస్తాం: సీఎస్



**హైదరాబాద్ సిటీ, మే 4:** హైదరాబాద్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన రాజధాని నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. సీఎస్‌గా బాధ్యతలు చేపట్టాక ఆయన హైదరాబాద్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.
ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ సీఎం రేవంత్ ఆదేశాల మేరకే నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఓల్డ్‌సిటీ మెట్రో రైలు మార్గ నిర్మాణ పనుల వేగవంతానికి అదనపు నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. వ్యూహాత్మక రోడ్డు అభివృద్ధి ప్రణాళిక (ఎస్ఆర్‌డీపీ) ద్వారా జీహెచ్ఎంసీ నిర్మిస్తున్న ఫ్లైఓవర్, ఇతర మౌలిక సదుపాయాల పనుల్లో వేగం పెంచాలని అధికారులను రామకృష్ణారావు ఆదేశించారు.

## మావోయిస్టులతో చర్చల

# ప్రసక్తే లేదు

**తుపాకులు వీడి..పోలీసులకు లొంగిపోండి..**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



కరీంనగర్: మావోయిస్టులపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. నక్సలైట్ల చేతిలో తుపాకులు ఉన్నాయని చెప్పారు. నిషేధిత సంస్థలతో తాము చర్చలు జరపమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు పోటీ పడి మరి నక్సలైట్లను సపోర్ట్ చేస్తున్నారని చెప్పారు. పోలీసులను, రిపోర్టర్లను చంపితే.. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు ఎందుకు మాట్లాడలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఆదివారం కరీంగనర్‌లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీనే నక్షలైట్లను నిషేధించిందని బండి సంజయ్ గుర్తుచేశారు. కాంగ్రెస్ కుల గణనకు, కేంద్రం కుల గుణనకు అసలు పోలికే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేసిన సర్వే అంతా తప్పుల తడక అని విమర్శించారు.

# ఘాటుగా నీట్...

## విద్యార్థుల్ని బెంబేలెత్తించిన ఫిజిక్స్ ప్రశ్నలు



**హైదరాబాద్, మే 4:** భౌతిక శాస్త్రంలో 16 ప్రశ్నలు బెంబేలెత్తించాయి! రసాయన శాస్త్రంలో 15 ప్రశ్నలు బెదరగొట్టాయి!! బోటనీలో 14, జువాలజీలో ఆరు ప్రశ్నలు చాలా కష్టంగా వచ్చాయి! ఒక్కమాటలో చెప్పాలంటే.. వైద్య విద్యలో ప్రవేశాల నిమిత్తం ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ అర్హత పరీక్ష (నీట్-యూజీ 2025) ప్రశ్నపత్రం ఘాటుగా, అత్యంత కఠినంగా ఉంది! రాష్ట్రంలో 190 పరీక్ష కేంద్రాల్లో జరిగిన నీట్ పరీక్షకు 95 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించే సమయంలో అభ్యర్థులను సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. గడియారాలు, ఇతర గాడ్జెట్లను తీసివేయించారు. ఎప్పటిలాగానే.. ఒక్క నిమిషం ఆలస్యం నిబంధనను కచ్చితంగా అమలు చేశారు. రకరకాల కారణాల వల్ల సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోలేకపోయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు.. లోపలికి అనుమతించాలంటూ సిబ్బందిని బతిమిలాడుకున్నా ఉపయోగం లేకపోయింది. దీంతో వారు కన్నీటిపర్యంతమయ్యారు. కరీంనగర్‌లోని మహిళల డిగ్రీ, పీజీ కాలేజీలో నీట్ పరీక్ష రాసేందుకు ఒక విద్యార్థిని వేములవాడ నుంచి తన తల్లితో కలిసి వచ్చింది. కానీ.. ఆమె మూడు నిమిషాలు ఆలస్యంగా రావడంతో లోపలికి అనుమతించలేదు. కూలీ పని చేసి, పుస్తెలతాడు తాకట్టుపెట్టి అప్పు తీసుకొని తన కుమార్తెకు లాంగ్‌టర్మ్ కోచింగ్ ఇప్పించానని.. ఇలా జరుగుతుందని ఊహించలేదని ఆ తల్లి కన్నీరుమున్నీరు అయింది. ఇటువంటి ఘటనలు అక్కడక్కడ జరిగినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మేడ్చల్ జిల్లా కీసర పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో నీట్ పరీక్షా కేంద్రం వద్దకు చేరుకున్న విద్యార్థులు.. హాల్ టికెట్‌లో ఆ కేంద్రం పేరు ఒకలా, అక్కడ మరొకలా ఉండడంతో అయోమయానికి గురయ్యారు. అక్కడ గతంలో మూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఉండేది. గత ప్రభుత్వ హయాంలో ఆ కాలేజీని అద్దెకు తీసుకుని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. హాల్‌టికెట్లలో ఆ కేంద్రం పేరు మూర్తి ఇంజనీరింగ్ కళాశాల అని ఉండడం.. అక్కడ గురుకుల పాఠశాల ఉండడంతో విద్యార్థులు ఆందోళన చెందారు. అది తమ పరీక్షా కేంద్రమో కాదో తెలియక అటూ ఇటూ తిరిగి చివరికి అక్కడికి వచ్చేసరికి సమయం మించిపోయింది. దీంతో కొంతమంది విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు. ఇక.. కొన్ని పరీక్షా కేంద్రాల్లో గోడ గడియారాలను ఏర్పాటు చేయలేదు.

# ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొలి సమయం కొడకండ్ల మే04**
కొడకండ్ల మండల పరిధిలోని చేరువుముందు తండాలో గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు, అలాగే మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠ మహేశ్వర స్వామి వారి వార్షిక పండుగలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇలాంటి పండుగలు మన భౌతిక అభివృద్ధికీ, ఆధ్యాత్మిక శాంతికీ మూలస్తంభాల వంటివి. గ్రామ దేవతల పూజల ద్వారా మన ఆచారవ్యవస్థ, సంస్కృతి నిలిచిపోతుంది. సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రతకు ఇవి దోహదపడతాయి అని అన్నారు..వారు తన ప్రసంగంలో గ్రామాభివృద్ధిపై దృష్టిసారించారని వెల్లడించారు. తండాలలో తాగునీరు, విద్య, ఆరోగ్య రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలియజేశారు. గౌడ కులస్తుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గ్రామస్థులకు పూర్తిగా అందుబాటులోకి వచ్చేలా చొరవ తీసుకుంటానన్నారు..ఈ పూజా కార్యక్రమాల్లో మహిళలు, యువత, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మరియు పూజారులు ఝాన్సి రాజేందర్ రెడ్డి కి సన్మానం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు..

# నేడే దేశ వ్యాప్తంగా నీట్ ఎగ్జామ్ ఐడీ కార్డు తప్పనిసరి, నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

**తొలి సమయం వరంగల్ మే 4**
వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ ఎగ్జామ్ ఇవాళ జరగనుంది. ఈ పరీక్ష భారతదేశం, విదేశాలలో 566 నగరాల్లో నిర్వహించబడుతుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (%చీూ%) నిర్వహించే నీట్ పరీక్ష %వీదీదీూ, దీణూ, దీూఎ% నర్సింగ్, ఇతర అనుబంధ వైద్య కోర్సులలో ప్రవేశానికి పేపర్-పెన్సిల్ ఆధారిత పరీక్షగా ఉంటుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎగ్జామ్ ఉంటుంది. దివ్యాంగ అభ్యర్థులకు సాయంత్రం 6:00 గంటల వరకు సమయం లభిస్తుంది. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 లోపు అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు.ఆ తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతి ఉండదు. పరీక్ష హాలులోకి చివరి ప్రవేశ సమయం మధ్యాహ్నం 1:40




గంటలు. మధ్యాహ్నం 1:50 గంటలకు ప్రశ్నాపత్రం పంపిణీ చేయబడుతుంది, మధ్యాహ్నం 1:55 గంటలకు సమాధాన పత్రం ఇవ్వబడుతుంది. తెలంగాణలో 190 సెంటర్లను ఏర్పాటు చేయగా.. 72,507 మంది హాజరుకానున్నారు. అటు ఏపీలో 65 వేల మంది పరీక్ష రాయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఫొటో ఐడీ తీసుకెళ్లాలి. అభ్యర్థి %చీజుజు% 2025 అడ్మిట్ కార్డును తీసుకెళ్లడం మర్చిపోతే, అతను/ఆమె పరీక్షా హాలులోకి ప్రవేశించడానికి అనుమతి ఉండదు. అటువంటి పరిస్థితిలో, సమయం అనుమతిస్తే అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులు/పరిచయస్థులను అడ్మిట్ కార్డును కేంద్రానికి తీసుకురావాలని కోరవచ్చు.లేకుంటే, వారు సమీపంలోని దుకాణం లేదా సైబర్ కేఫ్ నుండి ప్రింటవుట్ తీసుకోవచ్చు లేదా NEET 2025 అడ్మిట్ కార్డు యొక్క ప్రింటవుట్ తీసుకోమని పరీక్షా కేంద్ర అధికారులను అభ్యర్థించవచ్చు. ఎలక్ట్రానిక్ డివైజ్‌లు తీసుకెళ్లడం నిషేధం. పరీక్షా కేంద్రాల్లో కఠినమైన తనిఖీలు, పర్యవేక్షణ ఉంటుంది. భద్రత దృష్ట్యా, %చీూ% ప్రతి పరీక్షా కేంద్రం,హాలును నిఘాలో ఉంచుతుంది.జామర్లు కూడా ఏర్పాటు చేయబడతాయి.

# నర్సంపేట మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ మే 4**
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఇటీవల అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసినట్లు తెలిపిన నేపథ్యంలో, మార్కెట్‌లో అధికారులు, రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాలిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ,సిబ్బంది పనితీరు,ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారుల కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు, తాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి జి.రెడ్డి, తహసీల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ సభ్యులు కందుకూరి శివరాం తల్లి మరణించడంతో సంతాపం తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**నాయకులుతొలి సమయం వరంగల్ మే 4**
ఈరోజు 47 డివిజన్ భవాని నగర్ కు సంబంధించిన మన కాంగ్రెస్ నాయకుడు మరియు ట్రైసిటీ ఆటో యూనియన్ సభ్యులు కందుకూరి శివరాం గారి తల్లి జయమ్మ గారు మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుడితోనే 47 డివిజన్ సంబంధించిన కాంగ్రెస్ నాయకులుపశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేనాయిని రాజేందర్ రెడ్డి గారి అనుచరులు అక్కడికి చేరుకొని శివరాం తల్లికి సంతాపం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అస్గర్ మైసరపు సిరిల్ లారెన్స్ ఇప్ప శ్రీకాంత్ దొంగల కుమార్ స్వామి తమ్ముడి మధు కుమ్మరి సాంబయ్య ఎండి అలీమ్ పోగుల శ్రీనివాస్ భూషపాక శ్రీనివాస్ దార్ల రాజ్ కుమార్ మాతంగి స్వామి బిడారి రాజేందర్ మరియు భవాని నగర్ కాలనీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి గారు వారి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# జిన్నింగ్ మిల్లర్లకు ధ్రువపత్రాల పంపిణీపై పూర్తి విచారణ చేయాలి

**ఆదిలాబాద్ జిల్లాలో జిన్నింగ్ మాఫియా హస్తంపై నిగ్గు తేల్చాలి**

**సంబంధిత ఏఈవోలు, ఏవో లను శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలి**

**ఎన్ హెచ్ ఆర్ సి. ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాహిల్ ఖాన్**

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ ఏప్రిల్ 4:**
రైతులతో సంబంధం లేకుండా మిల్లర్లు పత్తిని సీసీఐకి విక్రయించుకునేందుకు వీలుగా మూడు మండలాలకు చెందిన రైతుల పేరిట టి ఆర్ లు జారీ చేసిన ఇచ్చోడ మండల వ్యవసాయ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాహిల్ ఖాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో పత్తి సాగు చేసిన విస్తీర్ణానికి మించి విక్రయాలు జరిగాయని, పంటల నమోదులో పోర్టల్లో పేర్లు లేని రైతుల పేరిట నకిలీ టి ఆర్ లు సృష్టించి జిన్నింగ్ మిల్లర్లతో కుమ్మక్కై పత్తి కొనుగోళ్లలో భారీ అక్రమాలతో అవినీతి కుంభకోణం జరిగిందని ఆయన అన్నారు. ఇచ్చోడ, ఇంద్రవెల్లి, గుడిహత్నూర్, సిరికొండ మండలాల్లో ఈ అక్రమాలు జరిగినట్లు తెలిపారు. ఒక మండలంలో పనిచేస్తూ మరో మండలానికి చెందిన రైతులకు ధృవపత్రాలు ఇవ్వడం వ్యవసాయ శాఖ ఏఈఓలు, ఏవో ల లీలలు బహిర్గతం అవుతున్నాయని అయన అన్నారు. ఈ వ్యవహారం లో జిన్నింగ్ మాఫియా హస్తం ఉన్నట్లు ప్రచారం జరుగుతుందని దీనిపై నిగ్గు తేల్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు అన్యాయం చేస్తూ అక్రమ సంపాదన మార్గంలో జిన్నింగ్ మాఫియాతో కుమ్మక్కైన అధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మరప గంగారం, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముజీబ్, రామారావు జాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్య సాధనకు మహర్షి భగీరథుడు స్ఫూర్తి : కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ మే 4**
లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతి వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ నీటిని దివి నుంచి భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని అన్నారు. ఆయన్ను స్మరించుకోవడం, జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. మహనీయుల గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహనీయుల జీవిత విశేషాలను ప్రజలకు తెలియజేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వేడుకలను నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా అధికారులు బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 700 అడుగుల లోయలో పడ్డ ఆర్మీ వాహనం ముగ్గురు జవాన్లు మృతి



**తొలి సమయం వరంగల్ మే 4వరంగల్ మే 04**
జమ్మూ కాశ్మీర్‌లోని రాంభన్ జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్మీ జవానుల తో వెళ్తున్న ఆర్మీ వాహనం 700 అడుగుల లోయలో పడిపోయింది,ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు అక్కడి కక్కడే మృతి చెందారు. పలువురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న ఆర్మీ అధికారులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.దాదాపు 70 అడుగుల లోయలో ఈ ఆర్మీ వాహనం పడిపోయింది. జమ్మూ నుంచి శ్రీనగ్‌కు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుందని ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు.ఇక ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి.ఈ సహాయక చర్యల్లో ఆర్మీ అధికారులు, కాశ్మీర్ పోలీసులు, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌తోపాటు స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.

# పిచ్చికుక్కల దాడిలో పాడి ఆవు మృతి

**శోకసంద్రంలో బాధిత రైతు కుటుంబం**




**మచ్చన్నపేట మే 4 తొలి సమయం న్యూస్**
జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో కురాం వెంకటయ్య పాడి ఆవు ను మూడు రోజుల క్రితం పిచ్చి కుక్కల దాడిలో పాడావు గాయపడింది గాయపడిన ఆవుకు చికిత్స అందిస్తుండగా ఆదివారం రోజు సాయంత్రం మృతి చెందింది పాడిపశువును చూసి బాధిత రైతు కన్నీరు మున్నీరయ్యాడు సుమారు లక్ష రూపాయల నష్టం జరిగినట్టు వాపోయాడు రైతు కుటుంబానికి ఆర్థికంగా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు

# గంగాదేవి మరియు కాటమరాజుల పండుగ వేడుకలో పాల్గొన్న
# పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**తొలి సమయం కొడకండ్ల మే04**
దేవురుప్పల మండలానికి చెందిన కడవెండి గ్రామంలో ఘనంగా నిర్వహించిన గ్రామ దేవతలు గంగాదేవి మరియు కాటమరాజుల పండుగ వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత ఆధ్వర్యంలో పండుగను సంప్రదాయపూర్వకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతల పూజలు, పూరి ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినాయి.



కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి పండుగలు మన సంప్రదాయాలను పదిలంగా కాపాడుతాయి. గ్రామస్తుల ఐక్యతను, సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది అని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నామని, రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యా, ఆరోగ్య రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న వారు, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం గ్రామస్తులు ఝాన్సి రాజేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి సన్మానించారు..

# సింగరేణి ఉనికి చాటేలా సమ్మెను జయప్రదం చేద్దాం

**తొలిసమయం, ఇల్లందు.మే, 04**
సింగరేణి ఉనికి చాటేలా మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కె. రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం విఠల్ రావు భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక సంఘాలను, కార్మికులకు బలహీనపరిచే విధంగా తయారుచేసి, యాజమాన్యానికి లబ్ధి చేకూరే విధంగా నాలుగు కోడ్ లు ఉన్నాయని, దీనికోసం జాతీయ కార్మిక సంఘాలన్నిటిని కలుపుకొని మే 20న నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కై దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు . మే రెండో వారంలో సమ్మె ముందుకు వెళ్లే విధంగా అన్ని కార్మిక సంఘాలతో చర్చలు జరుపుతామన్నారు.




కోయగూడెం, సత్తుపల్లి ఓసి లకు 2021-22న టెండర్లు పిలిచిన ఇప్పటికి పనులను ప్రారంభించలేదని, టెండర్ పాలసీ ప్రకారం సంవత్సర కాలంలో పనులు ప్రారంభించక పోతే ఆ టెండర్లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ విషయంపై కేంద్ర బొగ్గు గనుల కార్మిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర బొగ్గు గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క ను కలిసి కోయగూడెం, సత్తుపల్లి ఓబి, కోల్ టెండర్లను సింగరేణికి కేటాయించే విధంగా చూడాలన్నారు. తెలంగాణలో భూములు రేట్లు పెరగడంతో కార్మికులు భూమి కొనే పరిస్థితి లేదని, సింగరేణి కార్మిక వర్గానికి భూమిని కొని అందించా లన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి వలన బొగ్గు గనులు రాకుండా అవుతున్నాయన్నారు. సింగరేణిలో 27 అండర్ గ్రౌండ్ మైన్ లు, 17 ఓసిలు ఉంటే 2025 ఆర్థిక సంవత్సరంలో సుమారు రెండు అండర్ గ్రౌండ్ మై లను మూసివేయనున్నారు. అందులో ఆర్ కె 6, కేకే 5 మైన్ ల ను సంవత్సరంలో మూయనున్నారు. వాస్తవానికి బొగ్గు పుట్టినిల్లు అయిన ఇల్లందులో సింగరేణి కార్మికులు ఒకప్పుడు 12,000 మంది ఉంటే నేడు 600 మంది కార్మికులు ఉన్నారన్నారు. జె కె 5 ఓసి మూతపడ నుండడంతో 12 మంది ఆపరేటర్లను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారన్నారు. బొగ్గుకు పుట్టినిల్లుయిన ఇల్లందులో జెకె 5 ఓసి విస్తరణలో భాగంగా పూసపల్లి ఓసిని వెంటనే ప్రారంభించి, కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ కాకుండా చూడాలన్నారు. జె కె 5 ఓసి ఓబి, కోల్ టెండర్ ను ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పితే సింగరేణి కార్మికులు లేకుండా ప్రైవేటు వ్యక్తులతో పనులు చేయిస్తా్న్నారు. ఈ విషయంపై సింగరేణి సిఎండిని కలిసి జె కె 5 ఓ సి లో కోల్ టెండర్ ను సింగరేణి సంస్థకు కేటాయిస్తే, సింగరేణి కార్మికులు బదిలీ కాకుండా ఇక్కడే ఉండే అవకాశం ఉంటుందన్నారు. సింగరేణి కార్మికునికి ఇల్లు కట్టుకోవడానికి పది లక్షల వడ్డీ లేని రుణం ఇచ్చినట్లు, కోల్ ఇండియా తరహాలో 30 లక్షలు ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వాలన్నారు. సింగరేణి అండర్ గ్రౌండ్ మైన్ లు ఉన్నచోట సింగరేణి కార్మికులే క్యాంటీన్ నడిపే విధంగా చూడాలన్నారు. సింగరేణి కార్మికుల వైద్యం కోసం సంవత్సరానికి ?250 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న కార్పొరేట్ హాస్పిటల్ లు కార్మికుల దగ్గర నుండి 20 నుండి లక్ష రూపాయల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో ఓ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటుచేసి కార్మికుల వైద్యం కోసం పైసా ఖర్చు లేకుండా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే. సారయ్య, కార్పొరేట్ కార్యదర్శి ఎస్ వి. రమణ మూర్తి, బ్రాంచ్ కార్యదర్శి ఎండి.నజీర్, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, అజ్మీర కిషోర్, మంచాల వెంకటేశ్వర్లు, ఎస్. రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ అమలు చేయాలి

**సొసైటీ ఎన్నికలు పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే నిర్వహించాలి**

**జి ఎన్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్**




**తొలి సమయం మహబూబాబాద్ మే 4.**
ప్రభుత్వంగొల్లకురుమలకు 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పంపిణీ చేస్తామని ఇచ్చిన హామినిచ్చి అమలు చేయాలని గొల్ల కాపర్ల గ్రామీణసహకార సంఘాలకు ఎన్నికలు పాత పద్ధతిలోని పశు సమర్ధక శాఖ ద్వారానే ఎన్నికలు జరపాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం మహబూబాబాద్ జిల్లా కేంద్రం సంఘం కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ హాజరై మాట్లాడుతూ, గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుంది. అవినీతి సాకుతో నేటి ప్రభుత్వం గొర్రెలివ్వకుండా డి.డి.ల డబ్బులు రిటర్న్ ఇవ్వడం విడ్డూరంగా ఉంది. పశువైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో ఉండటంలేదు. రెండేండ్ల నుండి కనీసం నట్టల మందులు కూడా ఇవ్వటంలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు వీధి కుక్కల దాడులు, రకరకాల ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నాయి. గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయి. రైతు భీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్గ్రేషియో ఇవ్వడంలేదు. రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయి. గొల్లకురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదు. ఇప్పటికీ పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రి లేరు. ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరిని కలిసే అవకాశం ఇవ్వటం లేదు. శాఖకు శాశ్వత డైరెక్టర్ను, ఇతర అధికారులను నియమించడంలేదు. సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్లకాపరులున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురి అవుతున్నారూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జి.ఎం.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్, జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య గంద్రకోటి కుమార్ , దూదిమెట్ల మోహన్ రావు చిత్తారి సోమన్న, ఆమడగాని రఘు, శ్రీను, తండ మహేష్, గజ్జి మల్లేష్ ,సత్తి ధోని కొమ్మనబోయిన వెంకన్న, రాజు, దేవన బోయిన మల్లేష్, సోమన బోయిన లింగయ్య, నదునూరి లింగయ్య శంకర్, కొండ రాము, బయ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల నిర్వహణ

## తాసిల్దార్ దంతాలపల్లి

**తొలి సమయం దంతాలపల్లి మే 4**
మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నందున తేదీ మే 5 నుండి మే 10 వరకు దంతాలపల్లి మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని దంతాలపల్లి తాసిల్దార్ తెలిపారు

# సీనియర్ న్యాయవాది మృతికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సంతాపం



**తొలిసమయం, ఇల్లందు.మే, 04.**
సీనియర్ న్యాయవాది (కొత్తగూడెం )ఆళ్ల గురు ప్రసాద్ రావు భౌతిక కాయాన్ని ఆదివారం సందర్శించి నివాళులర్పించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ పోసాని రాధాకృష్ణమూర్తి, సింగరేణి కాలరీస్ లీగల్ అడ్వైజర్ వెల్లంకి వెంకటేశ్వరరావు,చంద్ర నాగేంద్రబాబు, న్యాయవాదుల గుమస్తాలు కే.వెంకటేశ్వరరావు రాజేష్ లు తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందు జి ఎంకు సమ్మె నోటీసు ఇచ్చిన సీఐటీయు

## మే 20 జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి



**తొలిసమయం, ఇల్లందు.మే, 04**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను నిలుపుదల చేయాలని సింగరేణి పరిరక్షణకు కొత్త గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఇల్లందు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఇల్లందు జనరల్ మేనేజర్ కృష్ణయ్య గారికి సమ్మె నోటీసును ఇచ్చారు.అనంతరం సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి మాట్లాడుతూ సింగరేణి లో సమ్మె సంపూర్ణంగా జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను నిలుపుదల చేయాలని, దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టుగా ఉండి ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల మందికి అన్నం పెడుతున్న సింగరేణి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రభుత్వ రంగ సంస్థల పాలిట శాపంగా పరిణమించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించుకోవాలన్నా సింగరేణి సంస్థను రక్షించుకోవాలన్న కార్మికులను కట్టు బానిసలుగా మార్చనున్న లేబర్ కోడ్ లను నిలుపుదల చేయాలన్న ఐక్య పోరాటలే శరణ్యమని మే 20 తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో రాజకీయాలకతీతంగా ప్రతి కార్మికుడు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి దిమ్మ తిరిగే లాగా చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు సిరాజ్ అహ్మద్ , బ్రాంచి కార్యదర్శి ఎం డి అబ్బాస్, సీఐటీయు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ సీనియర్ నేత వరంగంటి రాజ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ఏబీఎన్ ఛానల్ రిపోర్టర్ రమేష్ ని.. ముఖ్యఅనుచరుడు

## గౌరీశెట్టిని పరామర్శించిన మంత్రి తుమ్మల



**తొలిసమయం, ఇల్లందు.మే, 04.**
ఇల్లందు.. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పాల్వంచలో గురుదక్షిణ ఫౌండేషన్ చైర్మన్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చేకూరు కాశయ్య కాంస్య విగ్రహం ఆవిష్కరణ అనంతరం మంత్రి తుమ్మల హైదరాబాద్ వెళ్తూ ఇల్లందులో కొంత సమయం కేటాయించి పర్యటించారు. ఆయన ఇల్లందు ఏబీఎన్ ఛానల్ రిపోర్టర్ బొమ్మగాని రమేష్ కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో మంత్రి తుమ్మల రమేష్ ను పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్ కూడా ఉన్నారు.అనంతరం ఇల్లందు, గుండాల ప్రాంతం లో మంత్రి అనుచరుడుగా ఉన్న మాజీ ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ ఈ మధ్యకాలం అనారోగ్యం గా ఉండంతో మంత్రి ఆయనను కూడా పరామర్శించారు.. మంత్రి తుమ్మల వెంట సీనియర్ నాయకులు కనగాల పేరయ్య, ప్రభునాథ్ యాదవ్ పలువురు పాల్గొన్నారు.

# బగలిహార్ డ్యామ్ నీటిని నిలిపివేసిన



**న్యూఢిల్లీ:** సరిహద్దు టెర్రరిజంపై ఉక్కుపాదం మోపిన భారత్ పొరుగుదేశమైన పాక్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ ఇటీవల తీసుకున్న నిర్ణయం పాక్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇందులో భాగంగానే చెనాబ్ నదిపై ఉన్న బగలిహార్ డ్యామ్ (%దీుఙస్త్రశ్రీఅష్ట్రుతీ ఖుఎ%) నుంచి నీటి ప్రవాహాన్ని భారత్ నిలిపివేసింది. జీలం నదిపై నిర్మించిన కిషన్ గంగ డ్యామ్ నుంచి కూడా ఇదే తరహాలో నీటిని నిలిపివేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకున్న కిరాతక చర్యలో పాక్ ప్రమేయానికి ఆధారాలను నిర్ధారించిన భారత్ ఇందుకు ప్రతిగా దశబ్దాల క్రితం నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. 1960లో అంతర్జాతీయ అభివృద్ధి పునర్మిర్మాణ బ్యాంకు అయిన ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాక్ మధ్య కుదిరిన నీటి పంపిణీ ఒప్పందమే ఈ సింధు నదీ జలాల ఒప్పందం. దీనిపై అప్పటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాక్ ప్రధాని అయూబ్ ఖాన్ సంతకాలు చేశారు. ఇరు వైరి దేశాల మధ్య శాంతియుత సహకారానికి అరుదైన ఉదాహరణగా ఇది నిలిచింది. 1965, 1971, 1999లో భారత్–పాక్ మధ్య యుద్ధాలు జరిగినా ఈ ఒప్పందం తట్టుకుని నిలిచింది. కానీ ఇప్పుడు ఆ ఒప్పందం నిరవధికంగా రద్దయింది. కాగా, సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ద్వారా పాకిస్థాన్‌కు నీటి సరఫరాను ఆపడానికి భారతదేశం ధైర్యం చేస్తే అది పూర్తి స్థాయి యుద్ధానికి సిద్ధం కావాల్సి ఉంటుందని పాక్ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోంది. భారతదేశంపై అణ్వాయుధాలతో దాడి చేసి ప్రతీకారం తీర్చుకుంటామని పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసి హెచ్చరించారు. అయితే పహల్గాం ఉగ్రదాడులకు పాల్పడ్డవారని, వారి వెనుక ఉన్న వారిని వేటాడి పట్టుకుంటామని భారత్ హెచ్చరించడంతో పాటు ఇందుకు అవసరమైన లక్ష్యాలు, తేదీ, సమయం నిర్ధారించుకునేందుకు సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చింది.

### మరోసారి మానవత్వం చాటుకున్న

## మాజీ మంత్రి హరీష్‌రావు



**సంగారెడ్డి:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మరోసారి మానవత్వం చాటుకున్నారు. సదాశివపేట మండలం పెద్దాపూర్ సమీపంలో ముంబై నేషనల్ హైవేపై లారీ బోల్తాపడటంతో రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. అక్కడ ఉన్న పరిస రాలు భయాంకరంగా మారాయి. ప్రమాదం జరగడంతో క్షతగాత్రులు అర్తనాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇదే సమయంలో జహీరాబాద్ పర్యటనకు వెళ్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు ఈ ప్రమాదాన్ని చూసి ఆగిపోయారు. ఒక్క క్షణం ఆగకుండా వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. తన పక్కన ఉన్న సిబ్బందిని, స్థానికులను అప్రమత్తం చేశారు. అప్పటికే గాయపడ్డ వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వయంగా తన వాహనంలో క్షతగాత్రులను ఎక్కించి, చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆస్పత్రికి హరీష్‌రావు తరలించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి ప్రమాద పరిస్థితులను వివరించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని హరీష్‌రావు సూచించారు. హరీష్‌రావు చూపిన చొరవతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలు ప్రశంసించారు. తనకు రాజకీయ ప్రయోజనాల కన్నా ప్రజల ప్రాణాలే ముఖ్యమనేలా హరీష్‌రావు చర్యలు చేపట్టారని బీఆర్ఎస్ నేతలు కొనియాడారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

### బెర్క్‌షైర్‌తో 60 ఏళ్ల బంధాన్ని

## వీడనున్న వారెన్ బఫెట్..

### తదుపరి సీఈవోగా గ్రెగ్ అబెల్..!

**న్యూఢిల్లీ, మే 04:** ప్రపంచ దిగ్గజ బిజినెస్ మ్యాన్ వారెన్ బఫెట్ బెర్క్‌షైర్ హాత్‌వే సీఈవో పదవిని త్వరలో వీడనున్నారు. ఈ మేరకు ఆయన తన రిటైర్మెంట్ ప్రణాళికలను ప్రకటించారు. 2025 ఏడాది చివరికల్లా బెర్క్‌షైర్ సీఈవో పదవి నుంచి వైదొలుగుతానని శనివారం జరిగిన వార్షిక వాటాదారుల సమావేశంలో ఆయన వెల్లడించారు. తన రెండో కుమారుడు హువర్డ్ బఫెట్ కంపెనీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపడతారని గ్రెగ్ అబెల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తారని ప్రకటించారు. తన పదవీ విరమణ, గ్రెగ్‌ను చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించాలనే నిర్ణయాలు తన కుటుంసభ్యులకు తప్ప గ్రెగ్‌కు కూడా తెలియవని బఫెట్ చెప్పారు.

### కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ప్రారంభించిన

## మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే కునంనేని, మాజీ మంత్రి వనమా



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 4**

లికొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే, గురుదక్షిణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ప్రారంభించి, అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ చేకూరి కాశయ్య నిబద్ధత గల నిజాయితీ గల నాయకుడని, వారితో కలిసి పనిచేయడం నాకు చాలా సంతోషం అనిపించిందని వారి విగ్రహాన్ని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసేందుకు నా సహకారం ఉండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా అందరికీ సుపచరితుడు చేకూరి కాశయ్య వారు కొత్తగూడెం నడిబొడ్డులో చేకూరి కాశయ్య విగ్రహ ప్రతిష్ట ఏర్పాటుకు మాజీ మంత్రి వనమా కృషి అమోఘమని, అధికారులు వద్దన్నా కూడా పట్టు పట్టి చేకూరి కాశయ్య విగ్రహ ప్రతిష్ట కు వనమా ఈ స్థలాన్ని కేటాయించడం చాలా సంతోషమని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు రుక్మందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగబాబు, గౌస్, హుస్సేన్, మజీద్, బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్, %దీ%. శీను, హైమత్ వినోద్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, దూడల కిరణ్, జానీ, అశోక్, నగేష్, వాసు మల్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

### కాలం చెల్లిన మందులు,అర్హత లేని డాక్టర్లతో రోగుల ప్రాణాలతో చెలగాటమాడే

## హాస్పటల్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

### CPIML మాస్ లైన్ జిల్లా నాయకురాలు కె. కల్పన



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 4**


కాలం చెల్లిన మందులు అర్హత లేని డాక్టర్లు వసతులు లేని హాస్పిటల్లో వైద్యం పేరుతో రోగుల ప్రాణాలు తీస్తున్న హాస్పిటల్ పై ప్రభుత్వం నిగా పెట్టాలని అట్టి ఓనర్లపై డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ ల్యాండ్ డిమాండ్ చేస్తుంది. లేనిదేల ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నది. సత్తుపల్లి పట్నంలో రెస్టారెంట్ సమీపంలో ఎస్ వి సి ప్రైవేటు ఆసుపత్రిలో చింతలపూడి మండలం కోటపాడు గ్రామానికి చెందిన పాముర్తి జోత్స్న అనే వివాహిత మహిళ చేరగా ఆపరేషన్ అనంతరం మరణించింది దాంతో బంధువులు ఆందోళనతో విషయం బయటపడింది ఈ విషయంపై స్పందించిన సత్తుపల్లి %ణవీఱా% డాక్టర్ సీతారాం సంబంధిత హాస్పిటల్ సందర్శించి పరిశీలించగా కాలం తీరిన మందులు వాడినట్లు అర్హత లేని ఎంబిబిఎస్ డాక్టర్ సరికొండ హర్షిత్ ఆపరేషన్ చేయడం వల్ల, సరైన వసతులు లేవని డిఎంఎస్ఓ ప్రకటించారు ఇలాంటి పరిస్థితులు భద్రాచలంతో సహా జిల్లాలో జరుగుతున్నందున ప్రభుత్వం నిఘ పెట్టి రోగుల ప్రాణాలను కాపాడాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. చనిపోయిన మహిళ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఆందోళన చేపడుతామని హెచ్చరిస్తున్నది

## భద్రాచలంలోఘనంగా ముగిసిన బ్రాహ్మణ ఉచిత సామూహిక ఉపనయనాలు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 4**

భద్రాచలం అంబా సత్రంల బ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్, బ్రాహ్మణ సంఘాల వేదిక ఆధ్వర్యంలో దివ్య క్షేత్రం భద్రాచలం శృంగేరి మహాసంస్థానం అంబా సత్రంలో ఆదివారం ఉదయం జరిగిన బ్రాహ్మణ సామూహిక ఉచిత ఉపనయన ములుబ్రాహ్మణ సంఘాల వారుఘనంగా నిర్వహించారు.

ఆదివారం ఉదయం 7 గంటల 11 నిమిష ములకు వటువులకు ఉపనయన సుముహూర్తం పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. యజ్ఞోపవీత ధారణ చేసుకున్న18 మంది వటువులకు గాయత్రీ మంత్రం, బ్రహ్మోపదేశం పౌరోహితులు ఉపదేశించారు. యామి జాల. శశికాంత్ శర్మ



వశిష్టునిగా వ్యవహరించి ఉపనయన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఉపనయన నిర్వాహకులుహరి. రాంప్రసాద్, మోహన్ శర్మ, పలివెల. సాంబశివరావు, పీవీ నరసింహారావు, కృష్ణమూర్తి, రామాచార్యులు, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్, అం బాసత్రం పాఠశాల ఉపాధ్యా యులు శివాజీ శర్మ, పాఠశాల విద్యార్థులు, ఉపనయనం చేసుకున్న వటువుల తల్లి తండ్రులు, బంధువులు ఉపన యన వటువులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక కూడా నిర్వహిం చారు. అంబా సత్రం వారు, కరి వెన బ్రాహ్మణ సత్రం వారు ఈ కార్యక్రమంలో తమ వంతు సహాయ సహకారాలు అందించినందుకు నిర్వాహకులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎయిర్ ఇండియా ఫ్లైట్ అబుదాబికి మళ్లింపు



**న్యూఢిల్లీ:** ఇజ్రాయెల్ కు చెందిన ప్రధాన విమానాశ్రయం టెల్ అవీవ్ కు దగ్గర్లో క్షిపణి దాడి తర్వాత ఇజ్రాయెల్‌కు వెళ్లే ఎయిర్ ఇండియా విమానం అబుదాబికి మళ్లించారు. ఇజ్రాయెల్ నగరంలోని బెన్ గురియన్ విమానాశ్రయం సమీపంలో క్షిపణి దాడి జరిగిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. ఢిల్లీ నుండి టెల్ అవీవ్‌కు వెళ్లాల్సిన ఈ ఎయిర్ ఇండియా విమానం అకస్మాత్తుగా ఆదివారం అబుదాబికి మళ్లించారు. అంతేకాదు, ఢిల్లీ – టెల్ అవీవ్ మధ్య విమాన సర్వీసుల్ని మే 6 వరకు నిలిపివేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. కాగా, ఎయిర్ ఇండియా విమానంాా× 139 టెల్ అవీవ్‌లో ల్యాండ్ కావడానికి గంటలోపే క్షిపణి దాడి జరగడం విశేషం. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ **Flightradar24.com**లోని సమాచారం ప్రకారం, విమానం అబుదాబికి మళ్లించే సమయంలో ఫ్లైట్ జోర్డాన్ గగనతలంలో ఉంది. ఎయిర్ ఇండియా సమాచారం ప్రకారం ఎయిర్ ఇండియా విమానం అబుదాబిలో సాధారణంగా ల్యాండ్ అయిందని, త్వరలో ఢిల్లీకి తిరిగి వస్తుందని తెలిపింది.'ఈ ఉదయం బెన్ గురియన్ విమానాశ్రయంలో జరిగిన ఘటన తర్వాత ఢిల్లీ నుండి టెల్ అవీవ్‌కు 4 మే 2025న బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం **AI** 139ని అబుదాబికి మళ్లించారు. విమానం సాధారణంగా అబుదాబిలో ల్యాండ్ అయింది. త్వరలో ఢిల్లీకి తిరిగి వస్తుంది" అని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. ఢిల్లీ – టెల్ అవీవ్ మధ్య విమానాన్ని మే 6 వరకు నిలిపివేస్తున్నట్లు కూడా ప్రకటించింది. "మా కస్టమర్లు, సిబ్బంది భద్రత దృష్ట్యా టెల్ అవీవ్‌కు విమాన సర్వీసులు ఇప్పటి నుంచి 2025 మే 6 వరకు నిలిపివేయబడతాయి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101